సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 11 జూన్ 2024 పేజీలు 8

## మెట్రో వాటర్ వర్క్స్ ఎండితో మిలాఖత్ అయిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- నియోజకవర్గానికి అదనంగా 40 కోట్ల నిధులు మంజూరు చేయండి
- నిధులు మంజూరైనాయి త్వరలోనే పనులు ప్రారంభం -ఎండి సుదర్శన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మెట్రో వాటర్ వర్క్స్ ఏం.డి.సుదర్శన్ రెడ్డి నీ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా గతంలో దాదాపు 80 కిలోమీటర్ల మేర నూతన వాటర్ పైప్ లైన్లతో పాటు సుమారు 50 కోట్ల రూపాయలతో యూ.జీ.డి.మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగింది అని అన్నారు.అలాగే అదనంగా మిగిలిపోయిన పనులు ఎలక్షన్ ముందు ఆయా కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు అదనంగా ఈ రోజు సుమారు 20 కోట్ల రూపాయలతో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయడం జరిగిందని అని తెలిపారు.దానికి తోడుగా మరో 18 కిలోమీటర్ల మేర అదనపు వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయాలని గతంలో కోరడం జరిగిందనీ గుర్తు చేశారు. శివారు ప్రాంతాల్లో ఉన్న వారికి ఎంతో మేలు చేసినట్టు అవుతుంది అని తెలిపారు.మొత్తంగాను అదనంగా నియోజకవర్గానికి 40 కోట్ల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదించడం జరిగింది అని తెలిపారు.నిధులు మంజూరు చేయడం జరిగిందని,అట్టి పనులు త్వరలోనే ప్రారంభం కావడం జరుగుతుంది అని ఏం.డీ.తెలిపారు.దానికి సుధీర్ రెడ్డి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్,సుజిత్ పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీరామ కుంట చెరువును అధికారులతో కలిసి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ మనిషి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే మనుగడ సాధ్యమని, భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రజా ప్రతినిధులతోపాటు, అధికారులు, ప్రజలపై ఉందన్నారు. గతంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ అంటే ముంపుకు గురయ్యే ప్రాంతంగా ముద్రపడిందని కానీ గత పదేళ్ల కాలంలో ఎంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ వరద ముంపును తొలగించడంతో నేడు ఇక్కడి ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులుగా మేము సంతోషంగా ఉంటామన్నారు. ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తుర్క చెరువు, జంగారి కుంట, శ్రీరామ కుంట, ఎల్లం బాయి కుంటలకు సరిహద్దులను నిర్ణయించి చెరువు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో చెరువులను ఆహ్లాదభరితంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు, డిఈలు దాసయ్య, శ్రీనివాస్, ఏఈఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజ్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు లభించేలా కృషి చేస్తున్నామని, సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రభుత్వ పథకాలను సీతాఫలమండి లోని ఎంఎల్ఏ కార్యాలయం ద్వారానే నిర్వహిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో మారేడుపల్లి ఎం.ఆర్.ఓ. కార్యాలయానికి సంబంధించిన వివిధ మున్సిపల్ డివిజన్లకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పదావవు గౌడ్ మాట్లాడుతూ పద్మారావు గౌడ్ సోమవారం సీతాఫలమండి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్ళుగా ప్రతీ ఇంటికీ వివిధ సంక్షేమ పథకాలను అందించగలిగామని, అన్ని వర్గాలకు చెందిన వారికి ప్రయోజనం చేకూర్చగలిగామని తెలిపారు. ఓట్లు, ఎన్నికలు, రాజకీయాలతో నిమిత్తం లేకుండా అన్ని వేళల్లో ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు తమ పనులకు సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని అన్ని పని వేళల్లో సంప్రదించవచ్చునని, ప్రభుత్వ పథకాలకు ఎవరికి చిలి గవ్వ కూడా లంచం చెల్లించరాదని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, నేతలు రామేశ్వర్ గౌడ్, తాసిల్దార్ పద్మా సుందరి, అధికారులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. 82 మందికి కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అందించారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు

### రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : బస్తీలో స్థానికుల్లో రాకపోకలు కొనసాగిస్తున్న ప్రభుత్వ స్థలం ఆక్రమించేందుకు చేస్తున్న కుట్రలను పోలీసులు అడ్డుకున్నారు. ఆక్రమణతో ఇంటికి దారి మూత పడిన పలు కుటుంబాలు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమాజిగూడలోని దుర్గానగర్ కాలనీలో మైసమ్మ ఆలయం ఉంది. స్థానికంగా పలు కుటుంబాలకు ఆలయం పక్కనుంచే వచ్చే పోయే దారి ఉంది. ఆలయంతో పాటు ఈ దారి ప్రభుత్వ స్థలంలో ఉంది. ఆలయం నిర్వహిస్తున్న వ్యక్తి మాదే ఆలయం అన్న కోణంలో అక్కడి ఇతర కుటుంబాలకు ఆటంకం కలిగించేలా స్థానికులు రాకపోకలకు ఉపయోగించే దారిని మూసివేస్తూ ట్యాంక్ పేరుతో తవ్వకాలు ప్రారంభించాడు. ఈ విషయమై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలంలో చేస్తున్న అక్రమ తవ్వకాలపై స్థానికులు సోమవారం రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వర్షాల నేపథ్యంలో తవ్వకాల కారణంగా నీరు చేరి ఆ మార్గంలో రాకపోకలు సాగించే పిల్లలు అందులో పడిపోయి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో అధి, కారులు వెంటనే చొరవ తీసుకుని తవ్విన గుంతను పూడ్చి న్యాయం చేయాలని కోరారు.

## మాస్థలంలోకి పెంచిన స్లాబ్‌ను తొలగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

★ ఉద్యోగ భద్రత, సరిపడ వేతనాలు పెంచాలని కంప్యూటర్ ఆపరేటర్లు కమిషనర్‌కు వినతి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ప్రతి వారం జవహర్‌నగర్ కార్పోరేషన్‌లో నిర్వహించే ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం కార్పోరేషన్ కార్యలయంలో ప్రజా వాణి నిర్వహించారు. కార్పోరేషన్‌లోని జన్మభూమి నగర్‌లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పక్కింటి వారు భవన నిర్మాణం చేస్తూ తన ఇంటి స్థలంలోకి స్లాబ్‌ను పెంచి నిర్మాణం చేస్తున్నారని, అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని గంజి పాండు, కుందారపు శ్రీకాంత్‌లు ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించి న్యాయం చేయాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడు అన్ని విధాల సేవలు అందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించి సరిపడ వేతనాలు పెంచాలని జవహ ర్ నగర్ కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు కమిషనర్‌ను కోరారు.

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఈటల, రఘునందన్ రావు





ఆల్వాల్ మేజర్ న్యూస్ : మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎమ్. పి. గా గంగాపురం కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎమ్. పి. గా ఘన్విజయం సాధించిగా మూడవసారి ప్రధానిగా ప్రమాన స్వీకారం చేసినా మోదీ మంత్రివర్గం లో చోటుద క్కినందులకు వారిని మల్కాజ్గిరి ఎమ్. పి. గా ఘనవిజయం సాధించినఈటల రాజేందర్, మెదక్ ఎమ్. పి గా గెలుపొందిన రఘునందన్ రావు లు ఢిల్లీ లో వారికి కేటాయించిన నివాసం గృహాల్లో మర్యాద పూర్వకంగా కలసి పూల గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట ఆల్వాల్ కు చెందిన సీనియర్ నాయకులు మేడ్చల్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి,నగేష్, రాజి రెడ్డి, జె. ఎస్. ఆర్., శ్రీనివాస్ రెడ్డి, జగన్, మానె శ్రీనివాస్ రెడ్డి, దండుగుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాడి రాములు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు, కూకట్ పల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కుతాడి రాములు జన్మదిన వేడుకలు ఎరుకుల నాచారమ్మ దేవస్థానంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు కుతాడి రాములు కు పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలకు హాజరైన భక్తులు ఎరుకుల నాచారమ్మను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో ఆర్కే రాజు పటేల్, శేఖర్ గౌడ్, సోమేశ్, భనిష్,వెంకట్ రాజు, స్వామి, సాయి రెడ్డి, డి రాజు, పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించిన డి.ఆర్.ఓ. వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 62మంది వచ్చి దరఖాస్తు చేసుకున్నారని డి.ఆర్.ఓ. తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిని సారించి పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులను సూచించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్లతో ప్రత్యేకంగా డి.ఆర్.ఓ. వెంకటాచారి మాట్లాడుతూ తమ తమ మండల పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన సూచించారు.జూన్,10వ తేదిన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 62 ఆర్జీలు రాగా, అందులో 28 గృహ నిర్మాణ శాఖకు,7 డి.ఈ.ఓ.



,సివిల్ సప్లయ్,అబ్కారీ ఇతర శాఖలకు సంబంధించి 25 ఆర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ లా ఆఫీసర్ వీర బ్రహ్మచారి,ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,ఈ–డిఎం. రజిత, తహసిల్దార్లు, సంబంధిత జిల్లాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో మూడు దశాబ్దాల ప్రతిభ :ఆర్మీ కోటేశ్వరరావు!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఆర్వీకోటేశ్వరావు జ్ఞానపీఠ్‌పురస్కార గ్రహీత రావూరి భరద్వాజా తనయుడు.1985నుండి పత్రికారంగంలో ఉన్నారు. ఫోటోగ్రాఫర్‌గా తెలుగు, ఇంగ్లీషుపత్రికల్లో పనిచేసారు .27ఏళ్ళుగా జర్నలిజంలో వున్న వీరు ఎన్నో బహుమతులను పొందారు కోటేశ్వరరావు. 2002, 2003లో వర ల్డ్ ఫోటోగ్రఫీ రోజున ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో బహమతులను అందుకున్నారు. జాతీయ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఈవెంట్స్ ఫోటోగ్రఫీ కవర్ చేసి ప్రతిష్టాత్మక కీర్తిని పొందారు. రిజర్వేషన్ వ్యతిరేక పోరాటం, తెలంగాణ ఉద్యమం, పలు జనలర్ ఎన్నికల దృశ్యాలను తన కెమెరాలో బంధించి చరిత్రను ఫోటోచత్రంలో ఉంచేసారు.ఇండీ వుడ్ ఎక్సలెన్సీ అవార్డు 2017, ఏఐసీఎస్ అవార్డు 2017..వివిధ పత్రిక యాజమాన్యల నుంచీ అవార్డులను అందుకున్నారు ఆర్వీకోటేశ్వరరావు. ఫోటోగ్రఫీలో మూడు దశాబ్దాలుగా కృషిని కొనసాగిస్తున్న ఆర్వీ మరిన్ని కీర్తికిరీటాలను అందుకోవాలని ఆశిద్దాం!

## హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన మంగళ్‌హాట్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహీంపురా గ్రౌండ్ ప్రాంతంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నాకి పాల్పడిన గ్యాంగ్‌లో ఐదుగురిని అరెస్టుచేసి,రిమాండ్‌కు తరలించినట్లు గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సోమవారం మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. ఈనెల 7వ తేదిన రాత్రి10.00 గంటల ప్రాంతంలో రహీంపురా గ్రౌండ్ ప్రాంతంగుండా శివలాల్‌నగర్‌కు చెందిన సురేందర్ సింగ్(33) వెళ్ళుతుండగా, బలరాంగల్లీకి చెందిన మంగళ్‌హాట్ పి.ఎస్. రౌడీషీటర్ అయిన ఏ–1 మన్‌మోహన్ సింగ్ (45),అప్పర్ ధూల్‌పేట్‌కు చెందిన గంజాయి వ్యాపారం చేసే ఎ–2 శంకర్ సింగ్ (26),బాబా బాలక్‌దాస్ మఠ్ ప్రాంతానికి చెందిన ఎ–7 రాజు సింగ్ (32),హజారీ హోటల్‌లోని అర్జున్‌దాస్ బాబానగర్‌కు చెందిన ఏ–8,దిలావర్‌గంజ్ భవానినగర్‌కు చెందిన ఎ–9 పుష్పరాజ్ సింగ్‌లందరు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్లు ఉన్నాయి. వీరిమీద పలు క్రిమినల్ కేసులు నమోదుకాగా, అందులో పి.డి.యాక్టు కేసు నమోదు అయిన రౌడీషీటర్‌కూడ ఉన్నట్లు ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. వీరికి తోడు ఎ–3 మనీష్,ఏ–4,ధన్‌రాజ్,ఎ–5 అనిల్,ఎ–6 ఛోటులందరుకల్సి సురేందర్ సింగ్‌మీద తల్వార్‌తో హత్యాయత్నానికి పాల్పడ్డారు. తృటిలో బాధితుడు సురేందర్‌సింగ్ హత్యాయత్నంనుంచి తప్పించుకుని, ఈనెల 8వ తేదిన అర్ధరాత్రి ఒంటిగంటలకు రక్తం మడుగులోనే మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌కువచ్చి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు తీవ్ర గాయాలకు గురిఅయిన బాధితుడు సురేందర్‌సింగ్‌ను వైద్యంకోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఏ.సి.పి. పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళ్‌హాట్ పోలీసులు హంతకులకోసం తీవ్రంగా గాలిస్తుండగా, తమ పోలీసులకు అందిన విశ్వాసీయమైన సమాచారం మేరకు సోమవారం పురానాపూల్ చౌరస్తా వద్ద తిరుగుతున్న ఐదుగురు నిందితులను తమ పోలీసులు అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు,ఎ3నుంచి ఏ–6వరకు నిందితులు పరారీలో ఉన్నట్లు,పరారీలోనున్న నిందితులను పట్టుకోడానికి తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కేసు ఏ.సి.పి. కె. వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ ఆధ్వర్యంలో ఎస్.ఐ. షేఖ్ అస్లామ్,పోలీస్ సిబ్బందికల్సి నిందితులను పట్టుకుని,వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కేసును నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

**- ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా విద్యార్థులకు వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలి - నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం, సస్పెండ్ చేయాలని డిమాండ్ - ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆందోళన**




13

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణరెడ్డి భవన్ నుంచి వై జంక్షన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, నీట్ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ప్రస్తుతం ఎన్డీఏలో ప్రభుత్వం లో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో 1.40లక్షల మంది నీట్ పరీక్షను రాసి, ఉతీర్ణత పొందిన విద్యార్థుల పక్షాన నిలబడి, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో విద్యా భవిష్యత్ ను కోల్పోయే విద్యార్థులకు బాసటగా నిలబడి కేంద్ర ప్రభుత్వం నుండి వైదొలగాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ... నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందని వారు అన్నారు. హర్యానా లోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్నం లీక్ అయ్యిందా..? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. 720 మార్కులకు గానూ నీట్ యుజి పరీక్షను పెన్, పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు. ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, అటువంటి పరిస్థితిలో.. ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయి. కానీ ఈసారీ నీట్ యుజి పరీక్షలు కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ వివాదంపై తాజాగా ఎన్టీఏ వివరణ ఇచ్చిందని, కొన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణలో జాప్యం జరిగిందని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం అభ్యర్థులు హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారని, వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ఇలా గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20 నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులూ ఉన్నారన్నారు.నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టిఏ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం ఎన్టిఏ స్పష్టత ఇవ్వలేదన్నారు. కేవలం కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. నీట్ యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టిఏ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు.ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు నీట్ యుజి పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిపుణులు డిమాండ్ చేస్తున్నారన్నారు.ఫలితాలను కూడా పది రోజులు ముందుకు జరిపి జూన్ 4కే విడుదల చేశారు. ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన రోజే ఈ ఫలితాలను విడుదల చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందో తెలియడం లేదన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మెడికల్ కాలేజీలకు పర్మిషన్లు ఇస్తుంది. దీని వలన తక్కువ ర్యాంక్ వచ్చినోళ్లకూ మెడిసిన్ సీట్లు వస్తున్నాయని వారు ఆరోపించారు. దీంతో క్వాలిటీ వైద్యం అందే చాన్స్ తక్కువగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనీల్, షబీనా, పూజా, కిరణ్మయి,నేహా, ప్రమోద్, కిరణ్, తన్మయి, మురహరి తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేసిన అభిమానులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గ 64వ జన్మదిన వేడుకలు కేపిహెచ్బి బాలయ్య ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలని ఫేజ్-1 లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అట్లూరి దీపక్, చలసాని హేమంత్, గోపికృష్ణ గూడూరి, గోగినేని గోపినాథ్, తుమ్మల మహేష్, సాయి కిరణ్ నెక్కంటి, ఆచంట రామారావు, మేడసాని చరణ్ కౌషిక్, యడ్లపల్లి సుమన్, వజ్జా భరత్, బోయపాటి హరికృష్ణ, కడియాల నవీన్, చైతన్య వల్లేటి, ప్రేమ్ హర్ష, వేణు చౌదరి, కోడే(సిన్నా), మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ ఆవిష్కరణ...




సోమాజిగూడ/మేజర్ న్యూస్:రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ అధికారికంగా ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం ఒక సంచలనాత్మక సంఘటనకు సాక్ష్యమిచ్చిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ల్యాండ్‌మార్క్ ఈవెంట్ రియల్ ఎస్టేట్ పరిశ్రమ నుండి విభిన్నమైన వాటాదారుల సమూహాన్ని ఒకచోట చేర్చి, సహకారం, ఆవిష్కరణ మరియు వృద్ధిని ప్రోత్సహిస్తుందన్నీ అన్నారు. ఏం.బి.ఎన్ రి ప్రైమ్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది ద్వారా జీవం పోసుకున్న టి.ఎస్.వి ప్రసాద్ (ఛైర్మన్) మరియు సి . ఏ రాజేష్ డొంకేశ్వర్ (వైస్ చైర్మన్)ల ఆలోచన. నెట్‌వర్క్ రియల్ ఎస్టేట్ రంగంలో నిమగ్నమైన నిపుణులు మరియు సంస్థలను కనెక్ట్ చేయడానికి, సహకరించడానికి మరియు అనేక అవకాశాలను ఉపయోగించుకోవడానికి బలమైన ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సి ఎ .రాజేష్ డొంకేశ్వర్ హోలిస్టిక్ కార్పొరేట్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్, ఇది ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ మరియు వర్చువల్ సి.ఎఫ్.వో సర్వీస్ ప్రొవైడర్ సంస్థ అని అన్నారు. రియల్ ఎస్టేట్ ప్రీమియర్ అసోసియేట్స్ నెట్‌వర్క్ ఆవిష్కరించబడినందున రియల్ ఎస్టేట్ రంగం గణనీయమైన పురోగతికి సిద్ధంగా ఉంది. ఈ ఈవెంట్ వాసవి గ్రూప్ ద్వారా స్పాన్సర్ చేయబడింది మరియు ఎస్.ఎస్.ఎల్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మరియు సంపంగి ఇన్‌ఫ్రా ప్లాటినం స్పాన్సర్‌లచే అందించబడింది, ఇది పరిశ్రమను ఏకీకృతం చేయడానికి మరియు ఉన్నతీకరించడానికి రూపొందించబడిన పరివర్తన వేదిక యొక్క ప్రారంభాన్ని సూచిస్తుందని అన్నారు.

# విగ్రహ ప్రతిష్ట వేడుకలు పాల్గొన్న కార్పొరేటర్ల మండ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భువనగిరి యాదాద్రి జిల్లా పిల్లాయపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ0 సందర్భంగా ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎరుకల రాములు జన్మదినం సందర్భంగా సతీష్ గౌడ్ ఆయనకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సీనియర్ నాయకులు కన్నయ్య, రాజకుమార్, మహేందర్ , సతీష్ పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్‌తో సన్ మొబిలిటీ చారిత్రాత్మక డీల్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సన్ మొబిలిటీ ఎలెక్ట్రిక్ వాహనాలకు(ఈవి), శక్తిని అందించే మౌలిక సదుపాయాలను అందించడానికి ఇది ఒక ముఖ్యమైన సరఫరా దారి. ఇండియన్ ఆయిల్ తో దీని ప్రణాళికాబద్ధమైన జాయింట్ వెంచర్ ని ప్రకటించింది. 2030 నాటికి అతిపెద్ద బ్యాటరీ స్వాపింగ్ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకదానిని స్థాపించడానికి, అమలు చేయడానికి విభిన్నమైన, సమీకృత శక్తి మేజర్ ని అందించనుంది.

ఈ జాయింట్ వెంచర్ వచ్చే 3 సంవత్సరాలలో 40 పూగా నగరాల్లో 10,000 కన్నా ఎక్కువ బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ లకు పెంచబడుతుంది. ఎలాంటి అంతరాయం లేని ఎలెక్ట్రిక్ మొబిలిటీ ని 2 డబ్ల్యూ, 3 డబ్ల్యూ మరియు చిన్న 4 డబ్ల్యూ వాహనాలకు అందిస్తుంది. దీనికి సౌకర్యవంతమైన "బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్"( బి ఏ ఏ ఎస్) మొబిలిటీ పరిష్కారాన్ని అందిస్తుంది.

సన్ మొబిలిటీ ప్రస్తుతం భారత దేశంలో 20 నగరాల్లో 25,000 ఎలెక్ట్రిక్ వాహనాలకు మద్దతును ఇస్తుంది మరియు 630 స్టేషన్ల ను మరియు 50,000ం స్మార్ట్ బ్యాటరీలను ఉపయోగిస్తుంది మరియు అది ఒక నెలకి మిలియన్ల స్వప లను చేస్తుంది మరియు 2 మరియు 3 వీలర్ వినియోగదారులకి సహాయాన్ని అందిస్తుంది.

"ఏడు సంవత్సరాల క్రితం, ఎలెక్ట్రిక్ వాహనాలను తక్కువ ధరలకు అందించడానికి సన్ మొబిలిటీ స్థాపించబడినది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలను చార్జ్ చేసే సమయాన్ని మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. అందువలలా మేము బ్యాటరీ మార్పిడి కోసం ప్రపంచంలోని ప్రముఖ ఓపెన్ ఆర్కిటెక్చర్ ప్లాట్‌ఫారమ్‌ను సృష్టించాము. ఇది బహుళ ఓ ఈ ఏం లలో వివిధ ఎలక్ట్రిక్ వాహనాల రకాల కారకాలకు సజావుగా మద్దతు ఇస్తుంది మరియు ప్రపంచంలోని ప్రముఖ ఇంధన సంస్థల భాగస్వామ్యంతో ప్రపంచవ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేము కలిసి భారతదేశంలో మొబిలిటీ ని మార్చడలో మరియు ప్రపంచం అనుసరించడానికి ఒక బెంచ్‌మార్క్‌ని సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించడం నాకు చాలా గర్వంగా ఉంది." అని సన్ మొబిలిటీ యొక్క సహ స్థాపకుడు మరియు చైర్మ్యాన్ చేతన్ మైని అన్నారు.



కేంద్రమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన కిషన్ రెడ్డి ని ఢిల్లీలో కలిసి శుభాకాంక్షులు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గౌతమ్ రావు, జుబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, కే.గంగరాజు, తాత రవి తదితరులు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# ఘనంగా అశ్విని ఆంజనేయులు జన్మదిన వేడుకలు

▶▶ శుభాకాంక్షలు తెలిపిన ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు ▶▶ శాంతినికేతన్ వికలాంగుల పాఠశాలలో అన్నదానం, పండ్లు పంపిణీ





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకర్పూరి ఠాగూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీలోని అశ్విని ఆంజనేయులు నివాసానికి పెద్ద ఎత్తున చేరుకున్న ప్రజా సంఘాల నాయకులు, సామాజిక సేవకులు ఆంజనేయులుకు పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాన బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పాండు యాదవ్ సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువా కప్పి పూల మాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మంచి పేరు తెచ్చుకున్న అశ్విని ఆంజనేయులు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని తద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆకాంక్షించారు. అశ్విని ఆంజేయులు మాట్లాడుతూ తనపై అభిమానంతో తనకు శుభాకాంక్షలు తెలపడం సంతోషదాయకమని వారందరికి పేరు పేరున ధ న్యవాదాలు తెలిపారు. పుట్టిన రోజు పండుగ దినేమేనని అయితే ఆరోజున తమ వంతుగా ఇతరులకు ఏదో విధంగా సహాయ సహకారాలు అందిస్తే ఎంతో మానసిక ఆనందం కలుగుతుందన్నారు. అందుకోసం పుట్టిన రోజులు జరుపుకోవడంతో పాటు ఇతరులకు తమ వంతు సేవలు అందించాలని అశ్విని ఆంజనేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి గౌతమినగర్‌లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేసి దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు బాలేశ్వర్, బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర శాఖ అధ్యక్షులు పాండు యాదవ్, నాగరాజు, విజయ్‌కుమార్, నర్సింహులు, దేవేందర్, అరుణ్‌కుమార్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్









నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అక్రమ రిజిస్ట్రేషన్ కే ఎల్ యు ఆఫ్ క్యాంపస్ భూ ఆక్రమణలపై అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ బాచుపల్లిలో ముఖ్యంగా చెరువులో తప్పుడు సర్వే నెంబర్ తో ఎన్ ఓ సి ఇచ్చిన ఎమ్మార్వో పై చర్యలు తీసుకోవాలని కోరారు. బాచుపల్లిలో ఆకృతి కన్స్ట్రక్షన్ సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి దాదాపు 300 గజాలు అప్రోచ్ రోడ్ గా చూపించుకొని అనుమతులు తెచ్చుకున్న ఆకృతి కన్స్ట్రక్షన్ చేసిన ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించి ఆర్టిఐ ద్వారా ప్రభుత్వ భూమి రోడ్డు కోసం ఆక్రమణ నిజమని ఇచ్చిన ఆధారాలతో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. దుండిగల్ 614, 641 నందు 8 ఎకరాల అబ్దుల్ సలీం తండ్రి జబ్బర్ కు సంబంధించిన ప్రవేట్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్, కే ఎల్ యు ఆఫ్ క్యాంపస్ భూముల ఓ ఆర్ సి సర్టిఫికెట్ లేకుండా అమ్మకం, కొనుగోలు, రిజిస్ట్రేషన్, భూ బదలాయింపు, చెరువుల్లో, బఫర్ జోన్ గ్రీన్ బెల్ట్ లో భూముల ఆక్రమణపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, అధికార ప్రతినిధి కౌశిక్ నాయుడు, శర్మ, ముఖేష్ పాల్గొన్నారు.

# మణికొండలో 'పాకశాస్త్రం' రెస్టారెంట్ ప్రారంభం





## సందడి చేసిన జబర్దస్త్ ఫేమ్ సినీనటి వర్ష,

హైదరాబాద్, మేజర్ న్యూస్: భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను ఆతిథ్యం అందించేందుకు 'పాకశాస్త్రం' రెస్టారెంట్ సోమవారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని మణికొండ పైపులైన్ దారిలో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ రెస్టారెంట్‌ను జబర్దస్త్ ఫేమ్ సినీనటి వర్ష ప్రారంభించారు. ఈ సందర్భంలో సినీనటి వర్ష మాట్లాడుతూ.. విభిన్న ఆహార రుచులను అందించేందుకు హైదరాబాద్ కేరాఫ్‌గా నిలుస్తుందన్నారు.నాకు మటన్, చికెన్ చాలా ఇష్టమని.. భోజన ప్రియులకు విభిన్న రుచులను అందించేందుకు, ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు రాజు బడుగు, మీనాక్షి మాట్లాడుతూ.. మణికొండలో 'పాకశాస్త్రం' తెలుగు



కిచెన్స్ పేరుతో రెస్టారెంట్‌ని ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉంద్నారు. మా రెస్టారెంట్‌లో అన్ని తెలుగు రుచుల తో పాటు చికెన్, మటన్, బిర్యానీ, పులవస్, డేసిర్ట్స్, బెవేరగెస్ అందుబాటులో తెస్తామన్నారు. రెస్టారెంట్‌కు డిజైన్ థీమ్ ప్రత్యేకమని, డైనింగ్ సెటప్‌లో కూర్చునే ఆహార ప్రియులకు ఫుడ్ సర్వ్ చేస్తారని నిర్వహకులు రాజు బడుగు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నలమల్ల మూవీ డైరెక్టర్ రవి చరణ్, ఆర్టిస్ట్ విఠల్, భార్గవ దయ కనెక్షన్ డైరెక్టర్ ఎమ్.డి పాల్గొన్నారు.

## లవకుశ చరిత్రనేటి తరానికి తెలియాలి : రవిమన్యు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃత్యాగరాయగానసభలో సుస్వర సుగుణకళాభారతి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో లవకుశ శీర్షికన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్యరామాలయం నిర్మాణం అనంతరం రామకథపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని నేటి తరానికి రామలక్ష్మణుల చరిత్ర తెల్పేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించామని సుస్వరసుగుణకళాభారతి అధినేత డా.రవిమన్యు పేర్కొన్నారు.మిమిక్రీ , బాలలచే లవకుశ పాత్రధారణ, సినీగీతాలాపన కార్యక్రమాలు అలరించాయి.బాల నృత్యాలు అలరించాయి.బాలకామేశ్వరరావు, పద్మావతి, చక్రవర్తి, జ్యోతిలత సినీగీతాలను అలపించారు.ఎల్ఐసీ సుబ్రహ్మణ్యం, న్యూట్రిషన్ అఖిల రాజేశ్‌లను సత్కరించారు.గౌరవ డాక్టరేట్ పొందిన రంగనాథ్‌ను సత్కరించారు.దైవజ్ఞశర్మ, మల్లెపూల వెంకటరమణ సమాజసేవకుడు,వ్యాఖ్యాతలు మనోహర్ , తులసీదాసు,ఆనంద్‌రెడ్డి, సౌభాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.రవిమన్యు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని సుస్వర సుగుణకళాభారతి నిర్వహించారు.

# నృత్యానికి చిరునామా...'రాగరంజని' !



ముసీరాబాద్/రవీంద్రభారతి, మేజర్ న్యూస్ ః నృత్యగురువు 'రాగరం జని' క్లాసికల్ డ్యాన్స్‌కు చిరునామాగా ఈ పేరు నిలిచింది.తమిళనాడు స్వస్థలం నేడు నగరంలో నివాసం. నృత్యం ఈమెకు ప్రాణం, ప్రణవం. తెలుగు, తమిళం, ఇంగ్లీషు, మరాఠి,హిందీలో ప్రవేశం.పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎంఎ ఎంఫిల్ పూర్తిచేసారు. భరతనాట్యగురువు. రాగాఫైన్స్ ఆర్ట్స్ అకాడమీని 2012లో స్థాపించే ఎందరో శిష్యులను తయారుచేసారు.శిక్షణ ఇస్తున్నారు. 86పైగా స్టేడీ షోలను నిర్వహించారు ఇటీవలనే.వివిధ సంస్థలనుండి ఇదే సంఖ్యలో రాగరంజని బహుమతులను సాధించారు. సత్కారాలు పొందారు.సర్టిఫికేట్స్‌పొందారు.తన శిష్యులు కూడా 100కు పైగా ప్రతిష్టాత్మ క బహుమతులను సాధించాలని రాగరంజని ఆకాంజస్తున్నారు.ఈనె ల 30న ఈ నృత్యగురువు వట్టికోట ఆళ్వారుస్వామి స్మారక ప్రతిభాపురస్కాన్ని అందుకోవడం తన ప్రతిభకు ఓ గుర్తింపు అని రాగరంజని పేర్కొన్నారు. నృత్యమే కాదు రాగరంజని తన మధుర గానంతో అలరిస్తారు కూడా .!

# ఫలించిన వంగర వారి జ్యోతిష్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : డా. వంగర రవి శంకర శర్మచే గుణించబడిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగంలో పేర్కొనబడిన అంశాలు నిరూపితాలు అయ్యాయి. వాటిలో ముఖ్యంగా 1. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది అని 2. మోడీ గారు మూడో సారి ప్రధానమంత్రి అవుతారు 3. బండి సంజయ్ గారి విజయాన్ని 4. పవన్ కళ్యాణ్ చంద్రబాబు సంకీర్ణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ఏర్పడుతుంది అని 5.స్టాక్ మార్కెట్ సంవత్సర ప్రథమార్ధంలో నష్ట పడుతుంది అని 6. మమతా బెనర్జీ మళ్లి పుంజుకుంటారు అని. 7. రాహుల్ గాంధీ కేంద్రంలో గట్టి పోటీ ఇస్తారు అని.ముందుగానే వంగర వారి శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగంలో వివరించారు ఇదే విషయాన్ని మే రెండున %ఒ%9లో జరిగిన భవిష్యవాణి డిబేట్ ప్రోగ్రాంలో వివరించారు వారు వివరించినట్టుగానే నిరూపితాలు అయ్యాయి. డా రవి శంకర శర్మ గారు పంచాంగము జ్యోతిష్యము మన విజ్ఞానము ఆ విజ్ఞానాన్ని మనం పరిరక్షించుకోవాలి అని అభిప్రాయపడ్డారు.



ఇంటర్నేషనల్ హ్యూమన్రైట్స్ తెలంగాణా స్టేట్ చైర్మన్ కుర్రా సూర్య నారాయణను సోమవారం మహేశ్వరం మహేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ మల్లా కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దేవాలయాల పరి రక్షణ, అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని, భక్తులే దేవాలయాలకు పెద్ద పీట అని కుర్రా సూర్యనారాయణ అన్నారు.. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# సహస్త్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయం ఎమ్మెల్యే గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్లోని బాల వికాస పాఠశాలలో చదువుతున్న చెవిటి, మూగ విద్యార్థులకు సహస్త్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన కంటి అద్దాలను విద్యార్థులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సహస్త్ర స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం అని అన్నారు. ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారు అని, చెవిటి, మూగ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని ఎమ్మెల్యే కొనియాడారు. అదేవిధంగా సమాజ హితం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమాజంకోసం ఏదో ఒక రూపంలో సేవ చేయాలని, ఇతరలుకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఇప్పటి వరకు 130 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందచేయడం జరిగిందని, 1000 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సమాజ హితం పాటుపడుతున్న సహస్త్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సహస్త్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కృష్ణ కిషోర్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, జిల్లా గణేష్, ఆంజనేయులు, బాబు మోహన్, మల్లేష్, స్వామి నాయక్, లక్ష్మతి, శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో రోడ్లు డ్రైనేజీ లైన్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులతో కలిసి వాంబే కాలనీలో పర్యటించి పాదయాత్ర చేస్తూ సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాంబే కాలనీలో కొన్నిచోట్ల బిల్డింగ్ మధ్యలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మించి, ప్రధాన లైన్ కు కలిపి డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. కాలనీలో చాలాచోట్ల మట్టికుప్పలు ఉన్నాయని వాటిని తొలగించకుంటే రానున్న వర్షాకాలంలో కుత్బుల్లాపూర్ నుండి వచ్చే వరద నీటితో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి వెంటనే మట్టికుప్పలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కాలనీలో అవసరమైన సీసీ రోడ్ల కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. అతిత్వరలో వాంబే కాలనీలోని డ్రైనేజ్ సమస్య పరిష్కరించి, మట్టి కుప్పలు తొలగించి, సీసీ రోడ్లు నిర్మించి, చెట్లు పెట్టి కాలనీని సుందరంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



జిహెచ్ఎంసి అధికారులు ఎఇ శ్రావణి, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ సుదర్శన్ వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకట్ నాయక్, అగ్రవాసు, పోశెట్టిగౌడ్, నరసింహ, సన్యాసిరావు, వాంబే కాలనీ వాసులు శ్రీలత, రాజు, మునీర్, కె.రవి, గిరి, రాజు, జానీ, యాదయ్య, రవి, విజయలక్ష్మి, సమీరా, ఖాజా బి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ రేట్ల పెంపుకై హమాలీ యూనియన్ సివిల్ సప్లయిస్ భవన్ ముట్టడించిన ఎఐటియుసి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వందలాది మంది హమాలీలు, స్వీపర్లతో ముట్టడిరచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సివిల్ సప్లయిస్ హమాలీలకు హమాలీ రేట్లు క్వింటాలు, ఎగుమతి, దిగుమతికి రూ.35లు చెల్లించాలని లిఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్‌లి డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల నుండి పాల్గొన్న హమాలీ కార్మికులు నేడు సివిల్ సప్లయి భవన్‌ను ముట్టడిరచి హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు ముట్టడిని భగ్నం చేసేందుకు కార్మికులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు చేసినా హమాలీలు మొక్కవోని ధ్కెర్యంతో పిక్కటిల్లె నినాదాలు చేస్తూ సివిల్ సప్లయీస్ భవన్‌లోకి చోచ్చుకు పోయ ప్రయత్నం చేశారని ఆయన అన్నారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు పెంచి అమలు చేయాల్సిన సివిల్ సప్లయిస్ అధికారులు 5 నెలలు గడిచినా కనీసం చర్చలకు పిలవకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. రాష్ట్రంలోని 187 మండల పాయింట్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు దసర పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.1200లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ఫలితంగా ఇయస్ఐ శాఖ అధికారులు సివిల్ సప్లయిస్ బ్యాంకు ఖాతానుండి ఒక కోటి 50లక్షలు తీసికెళ్ళిన సివిల్ సప్లయిస్ హమాలీలకు ఇయస్ఐ సౌకర్యం కల్పించకుండా కార్పొరేషన్ అధికారులు కాలయాపన చేసినప్పటికి, ఇయస్ఐ డబ్బులు తప్పనిసరిగా చట్టం ప్రకారం చెల్లించాల్సిందేనని ఆయన తెలిపారు. హమాలీ కార్మికులు ఎగుమతి, దిగుమతి చేస్తున్న సందర్భంగా జరుగుతున్న ప్రమాదాలకు ప్రభుత్వం వెంటనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. అనేక పోరాటాల ఫలితంగా సివిల్ సప్లయిస్ హమాలీలకు బోనస్ దశల వారిగా పెంచుతూ 6500లు సంవత్సరానికి చెల్లిస్తున్నందున దానిని 10వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు బరువులు మోయటం, దింపటం వల్ల మోకాళ్ళ చిప్పలు అరిగి 40 సంవత్సరాలకే నడవలేని పరిస్థితి వస్తుందని రిట్కెర్‌అయిన కార్మికులందరికి ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ చెల్లించేలా ప్రభుత్వం, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం లక్షలాది మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామంటూ చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదం కాకుండా రాష్ట్రంలోని 3200హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ యూనిఫాం కుట్టుకూలికి 2 జతలకు 1300లు మాత్రమే చెల్లిస్తున్నారని పెరుగుతున్న కూలీ రేట్ల ప్రకారం రూ.2వేలకు పెంచి చెల్లించాలని ఆయన అధికారులను కోరారు. అనేక దశాబ్దాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అన్ని గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులను పని అవసరాన్ని బట్టి నియమించుకునే అవకాశాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారులు తొలగించటం, కొత్తవారిని తీసుకోవద్దని నిబంధనలు పెట్టటంతో కార్మికులపై పనిభారం పెరిగి అనేక అవస్థలకు గురవుతున్నారని, అవసరానికి తగ్గట్టుగా నియమించుకునే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశవ్యాపితంగా ఎనీట్కెం రేషన్ పేరుతో కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు రేషన్ బియ్యాన్ని ఎటిఎం/ ఎటిఆర్ ల ద్వారా పంపణీ చేసే ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ రోజు జరిగిన ఈ భారీ ముట్టడిలో 600లకుపైగా హమాలీ కార్మికులు పాల్గొని పెద్ద ఎత్తున నినదాలు ఇస్తూ పాల్గొన్నారు. ముట్టడి అనంతరం లిసివిల్ సప్లయిస్ కమీషనర్ చౌహాన్‌లి క్రిందికి వచ్చి సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన డిమాండ్ల కాపీని తీసుకొని ఒక్కొక్క డిమాండ్‌పై వివరంగా కమీషనర్ గారికి తెలియజేయటంతో త్వరలోనే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా డ్కెరెక్టర్ గారు యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమీషనర్, డ్కెరెక్టర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఒకవేళ అమలు చేయలేని పక్షంలో సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేస్తామని ఆయన హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై.ఓమయ్య, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టి.సమ్మయ్య నాయకులు ఎన్.దేవేందర్, బాల్‌రాజ్, జకరయ్య, ఆలేరుశ్రీను, గొరిగె నర్సింహ్మా, సంపత్‌తో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

# చెస్ టోర్నమెంట్స్‌లో సత్తా చాటుతున్న ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :ఉత్తమ కోచింగ్ నిర్వహణ ద్వారా ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారులు చిచ్చరపిడుగుల్ల చెస్ టోర్నమెంట్స్ లో సత్తా చాటుతున్నారని, ఛాంపియన్స్ %స్త్రు% నిలుస్తున్నారని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ, కోచ్ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్య అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్ లోని ఏకాగ్ర చెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ చిన్నారులు సాధించిన విజయాలను వెల్లడించారు వెల్లడించారు. నగరంలో తెలంగాణా చెస్ అకాడమీ నిర్వహించిన చెస్ టోర్నమెంట్లో అండర్-7 క్యాటగిరిలో అన్య రంగినేని మంచి విజయాలను పొంది ఛాంపియన్ గా నిలిచి రెండవ స్థానాన్ని సాధించిందన్నారు. వారాస్ ఆలిండియా స్కూల్ చిల్డ్రన్స్ టోర్నమెం ట్లో అండర్-7 క్యాటగిరిలో అనయశర్మలు ఛాంపియన్ గా నిలిచిందన్నారు. అదేవిధంగా వరల్డ్ ఛాంపియన్స్ సూపర్ ట్విన్స్ అయయ అగర్వాల్, అనయ్ అగర్వాల్ లు దేశంలోని పలు టోర్నమెంట్స్ లో ఛాంపియన్స్ గా నిలిచారని తెలిపారు. తక్కువ సమయం శిక్షణలోనే వీరు తమలోని సృజనాత్మక ప్రతిభను చాటి విజయాలు సాధించడం సంతోషంగా ఉం దన్నారు. చెస్ అకాడమీలో చాలా మెళకువలు నేర్పారని, మరింత శిక్షణతో దేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా పోటీపడ తామని చెస్ క్రీడాకారులు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ షీతల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**- నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఉపాధ్యక్షులు సేవలాల్ బావుజీ**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రత్యేక తెలంగాణ ముఖ్యంగా రాష్ట్ర సాధన ఉద్యమం నిధులు, నీళ్లు,నియామకాలపై జరిగింది. గడిచిన పదేళ్లలో యువత ఆశించిన స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగలేదు. ఉన్నత విద్యను పూర్తి చేసుకుని చాలామంది ఉద్యోగ అవకాశాల కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు గాను నోటిఫికేషన్ విడుదల చేయాలి. వాటితో పాటు రైతాంగ సమస్యలపై సైతం దృష్టిసాదించాల్సిన అవసరం ఉంది. రైతులు పండించిన పంటను అమ్ముకునేందుకు గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టపోతున్నారు. ప్రభుత్వమే రైతుల నుంచి నేరుగా గిట్టుబాటు ధరకు పండించిన పంటను కొనుగోలు చేసేలా విధానాలు రూపకల్పన జరగాలి అని నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఉపాధ్యక్షులు సేవలాల్ బావుజీ ప్రభుత్వానీ డిమాండ్ చేశారు.

# నీట్ విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదు : పవన్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని నవ తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు ఈ. పవన్ కుమార్ మండిపడ్డారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ టి ఏ డైరెక్టర్ జనరల్ ను విధులనుంచి తక్షణమే తొలగించి సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మే 5వ తారీఖున జరిగిన నీట్ పరీక్ష ఫలితాలు మొదట మే 14న ప్రకటిస్తాం అని అన్నారు. సరిగ్గా ఎన్నికల ఫలితాలు వెల్లడించే తేది నాడే నీట్ ఫలితాలు ప్రకటించడం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టీ ఏ) అక్రమాలకు పాల్పడిందని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల వారికి గ్రేస్ మార్కులు ప్రకటించి తెలంగాణ విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపకపోవడం విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. నీట్ పరీక్ష పత్రం లీక్ అయిందని చెప్పినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం సమంజసం కాదన్నారు.

ఇప్పటికైనా 23లక్షల విద్యార్థుల ఆవేదనను పట్టించుకుని తక్షణమే సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ను రద్దు చేయడమే కాకుండా ఎన్ టీ ఏ సంస్థని కూడా రద్దు చేసి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# తెలంగాణకు ప్రాతినిధ్యం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సుహాసిని శక్తి

## నెహ్రూ రికార్డును సమం చేసిన మోడీ : సుహాసిని శక్తి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 3వ సారి ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణం చేసి.. నెహ్రూ రికార్డును సమం చేశారని, హ్యాట్రిక్ విజయాలతో ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకువచ్చిన మోదీ.. ముచ్చటగా 3వ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, కేంద్ర మంత్రివర్గ కూర్పులో తెలంగాణకు ప్రాతినిధ్యం ఇవ్వడం పట్ల మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు సుహాసిని శక్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విధివిధానాలకు కట్టుబడి పని చేసే కిషన్ రెడ్డి, సంజయ్ లకు ప్రధానమంత్రి మోడీ మంత్రివర్గంలో చోటు ఇవ్వడం తెలంగాణ పట్ల మోడీకి ఉన్న అభిమానాన్ని చాటి చెప్తుందని అన్నారు. దేశంలో గతంలో జవహర్లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రధానిగా చేస్తే ప్రస్తుత తరుణంలో మరి ఎవరికి సాధ్యపడని విధంగా 120 కోట్లకు పైగా జనాభా కలిగిన భారతదేశానికి మూడోసారి ప్రధానిగా చేయటం మరే ప్రధానికి దక్కని గౌరవం నరేంద్ర మోడీకే దక్కిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడే నాయకుల్లో కిషన్ రెడ్డి, సంజయ్ లు ముందు వరుసలో ఉంటారని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయటం ఖాయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బిజెపి ప్రభుత్వం మాత్రమే న్యాయం చేయగలిగే నమ్మకాన్ని కలిగి ఉండటంతోనే ముచ్చటగా మూడోసారి దేశ ప్రజలంతా నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టారన్నారు. బిజెపి నాయకత్వం గ్రామీణ ప్రాంత కార్యకర్త నుండి సాధారణ స్థాయి కార్యకర్త వరకు కూడా పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించటంలో దిట్ట అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పంజా విసిరిన తెలంగాణ ప్రజలు ఇదే వరఒడితో ముందుకు సాగుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలలో కూడా విజయకేతనం ఎగరవేయటానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఉద్ఘాటించారు. ప్రజలంతా కూడా భారతీయ జనతా పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని భవిష్యత్తు అంతా కూడా తెలంగాణలో బిజెపి గాలి బలంగా వీస్తుందని సుహాసిని శక్తి జోష్యం చెప్పారు. దేశం అభివృద్ధి పథంలో నడవడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమవుతుందని 2024 ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు తేటతెల్లమవుతుందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కిషన్ రెడ్డి, సంజయ్ ల మంత్రిత్వంలో తెలంగాణ అభివృద్ధికి పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీతో పాటు మంత్రులు కూడా ప్రణాళిక బద్ధంగా పనిచేయటానికి వెనకాడరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన అన్ని రాష్ట్రాల మంత్రులకు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని మంత్రులకు మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు సుహాసిని శక్తి పేర్కొన్నారు.

# కస్టమర్స్‌కు సాధికారత కల్పించడాన్ని కొనసాగించిన అమెజాన్ బిజినెస్

## హైదరాబాద్ నగరంలో 48% పెంపుదలను చూసిన అమేజాన్ బిజినెస్,

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్లాట్ ఫాంలో సుమారు 10 లక్షల పైగా విక్రేతలు19 కోట్లకు పైగా జీఎస్టీ గల ఉత్పత్తులతో అమేజాన్ బిజినెస్ హైదరాబాద్ లో బిజినెస్ కస్టమర్స్ కోసం ఏకైక గమ్యస్థానంగా కొనసాగుతోంది, తమవినూత్న మైన పరిష్కారాలతో ఎంటర్ ప్రైజ్ సేకరణ చిత్రాన్ని మార్చడాన్ని కొనసాగిస్తోంది. కస్టమర్స్ కు సాటిలేని సౌకర్యాన్ని అందిస్తోంది. 2017లో ప్రారంభించబడిన, అమేజాన్ బిజినెస్ హైదరాబాద్ సహా నగరాల్లో క్యూ1'24లో సేల్స్ లో 48% పెంపుదలను కొత్త కస్టమర్స్ రిజిస్ట్రేషన్స్ లో 84% పెంపుదలను చూసింది.ఎంఎస్ఎంఈలు పెద్ద ఎంటర్ ప్రైజ్ లకు సాధికారత కల్పించే కలతో , అమేజాన్ బిజినెస్ సేకరణ ప్రక్రియను సరళం చేయడాన్ని తమ సేకరణ బడ్జెట్ కు ఉత్తమంగా సరిపోయే విక్రేత నుండి వ్యాపారాలు కొనుగోలు చేయడంలో సహాయపడటాన్ని కొనసాగిస్తోంది.

అమేజాన్ బిజినెస్ ప్రస్తుతం భారతదేశపు అతి పెద్ద జీఎస్టీ ప్రారంభించబడిన ఎంపికను కలిగి ఉంది. తమ కస్టమర్ బ్యాక్ వర్డ్ విధానం ద్వారా తమ ఇప్పటికే ఉన్న కాబోయే యూజర్స్ కి సేవలు అందించడం ద్వారా ఈ వృద్ధిని స్థిరపరచడానికి, వ్యాపార సౌలభ్యతని మరింత సరళం చేయడానికి ప్రణాళిక చేస్తోంది.ఈ ప్రయత్నాలకు అనుగుణం గా, అమేజాన్ బిజినెస్ క్యూ1'24లో సేల్స లో 48% పెంపుదల కొత్త కస్టమర్స్ నమోదవడంలో 84% పెంపుదలను చూసింది, ఇది సేవల్లో పెరిగిన కస్టమర్ నమ్మకాన్ని నిర్ధారించింది. బిజినెస్ కస్టమర్స్ ల్యాప్ టాప్స్, చిన్న పెద్ద ఉపకరణాలు టెలివిజన్స్ వంటి ప్రముఖ కాటగిరీల్లో షాపింగ్ చేశారు. టీ పానియాలు, క్లీనింగ్ సరఫరాలు, కంప్యూటర్ యాక్ససరీస్ వంటి ప్యాంట్రీ సప్లైస్ కొనుగోలును పునరావృతం చేశారు. కొనసాగు తున్న వేసవితో, ఏసీలు, కూలర్స్ ఫ్యాన్స్ విక్రయాలు కూడా పెరిగాయి.బి2బి రంగం వృద్ధి చెందడం కొనసాగుతుండటంతో, అమేజాన్ బిజినెస్ తన కస్టమర్స్ కోసం డిజిటలీకరణను ప్రోత్సహించడం కొనసాగించింది వారి కోసం సేకరణ ప్రక్రియను సరళం చేసింది. కస్టమర్స్ యొక్క వృద్ధి చెందుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని,'బిల్ టు షిప్ టు'ఫీచర్స్ సహా చేర్చింది. ఇది కస్టమర్స్ పాన్-ఇండియా షిప్ మెంట్స్ కోసం,ఆండ్రాయిడ్ ఐఓఎస్ అనుకూలమైన మొబైల్ యాప్ లో,బిజినెస్ పాన్ ద్వారా భారతదేశంలో 99.5% పిన్ కోడ్స్ లో ఉన్న బిజినెస్ కస్టమర్స్ అవసరాలను తీర్చడానికి రిజిస్ట్రేషన్ చేయడానికి బిల్లింగ్ చిరునామాపై జీఎస్టీ క్రెడిట్ ను క్లెయిమ్ చేయడానికి అనుమతించే 'బిల్ టు షిప్ టు ' వంటి ఫీచర్స్ ను చేర్చింది. అమేజాన్ పేతో సమీకృతం చేయడం ద్వారా బిజినెస్ కస్టమర్స్ కు వర్చ్యువల్ క్రెడిట్ పరిచయం చేయడం వినూత్నత ఫీచర్స్ యొక్క సీరీస్ కు సరికొత్తగా చేర్చిన అంశంలో భాగంగా ఉంది. ఇది అర్హులైన బిజినెస్ కస్టమర్స్ కనీస వడ్డీ రేట్లకు ఎలాంటి రహస్యమైన వ్యయాలు లేకుండా 12 నెలల వరకు విస్తరించే ఆప్షన్ తో 30 రోజుల వడ్డీరహితమైన క్రెడిట్ ను నిరంతరంగా పొందడానికి అవకాశం ఇస్తుంది. 19 కోట్ల జీఎస్టీ సౌకర్యం గల ఉత్పత్తుల నుండి ఎంపిక చేసుకోవడం కేటాయించడం వంటి కొత్త ఫీచర్స్ ను పరిచయం చేయడం ద్వారా,మరింత ఆదా చేస్తూనే నిరంతరంగా మా కస్టమర్స్ విక్రేత భాగస్వాములు క్రయ, విక్రయాలు చేయడాన్ని మద్దతు చేయడమే మా లక్ష్యం అని" సుచిత్ సుభాస్, డైరెక్టర్, అమేజాన్ బిజినెస్ అన్నారు.

# నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి




కాప్రా,మేజర్ న్యూస్..వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందని అన్నారు. హర్యానా లోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్నం లీక్ అయ్యిందా లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్,నేతలు రమ్య, భవిత, మధురిమ, కీర్తన, భారత్, నగేష్, విద్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఇందిరా ప్లే స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ :126 - జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ ఇందిరా ప్లే స్కూల్ ను సోమవారం మ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే వయసులో సరదాగా విద్యను ప్రారంభించడంలో ప్లే స్కూల్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మానంద చారి, రవీందర్ రెడ్డి, దరువు అంజన్న, దాసు , వివేక్, మనోజ్, మహేందర్, నాని, సంతోష్, కురుమారెడ్డి, అప్పి రెడ్డి, అంజయ్య యాదవ్, స్కూల్ కరస్పాండెంట్ లు సంగమేష్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ రూ. 201 కోట్ల బోనస్ ప్రకటించింది

హైదరాబాద్ మేజర్ న్యూస్: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ. 201 కోట్ల బోనస్‌ను ప్రకటించింది, ఇది ఎఫ్ వై 24లో అమ్మకాల వైవిధ్యం ద్వారా నడిచే ప్రీమియం ఆదాయంలో బలమైన వృద్ధి నేపథ్యంలో రూ. 149 కోట్ల నుండి 35శాతం పెరిగింది. ఈ బోనస్ చెల్లింపు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క వివిధ పార్టిసిపేటింగ్ ప్లాన్‌లను కలిగి ఉన్న 3,86,000 పాలసీదారులకు ప్రయోజనం చేకూరుస్తుంది.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి మరియు సీఈవో కాస్పరస్ జె హెచ్ క్రోమ్‌హౌట్ మాట్లాడుతూ, "ఎఫ్ వై 24లో మా కొత్త వ్యాపార ప్రీమియం ఆదాయంలో కొత్త భాగస్వాములు, సాంకేతికత అప్‌గ్రేడ్‌లు మరియు ఫోకస్డ్ సేల్స్‌తో కూడిన అంశాల సమ్మేళనం దారితీసింది. మా వృద్ధి కథనానికి మూలాధారమైన మా కస్టమర్‌లతో ఈ వృద్ధి తప్పనిసరిగా భాగస్వామ్యం చేయబడుతుందని మేము నమ్ముతున్నాము. "మా కస్టమర్‌లకు ఆర్థిక పరిష్కారాలను అందించాలనే మా ఉద్దేశ్యం దిశగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిబీ మేము మా కస్టమర్ల ఆర్థిక లక్ష్యాల కోసం సహకరించగలిగాము మరియు మాపై ఉంచిన నమ్మకాన్ని అందించగలిగాము, "అన్నారాయన. మార్చి 31, 2024 నాటికి, శ్రీరామ్ లైఫ్ 2,90,156 పాలసీలతో పోలిస్తే 4,46,730 పాలసీలను విక్రయించింది. ఇదిఎఫ్ వై 24లో 58,800 క్లెయిమ్‌లను పరిష్కరించిందిబీ దాని క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98శాతం గా ఉంది. కంపెనీ తన వ్యాపారంలో 41శాతం గ్రామీణ విభాగం నుండి పొందుతుంది. కంపెనీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ గత ఆర్థిక సంవత్సరంలో రూ.9,012 కోట్లతో పోలిస్తే 25% పెరిగి రూ.11,282 కోట్లుగా ఉంది. ఇది ఎఫ్ వై 24కి 158 కోట్ల పన్ను తర్వాత లాభం నమోదు చేసింది. ఆర్థిక సేవల సమ్మేళనాలు శ్రీరామ్ గ్రూప్ మరియు ఆఫ్రికా యొక్క సన్లామ్‌లచే సంయుక్తంగా ప్రమోట్ చేయబడిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ దాని సరసమైన జీవిత బీమా పథకాల ద్వారా గ్రామీణ మరియు మధ్య-ఆదాయ విభాగంలో దృష్టి పెడుతుంది.

## లక్కీ అరేబియన్ మండి రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్ర - కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలో మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ ఇరాజ్, మహమ్మద్ రియాజ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ అరేబియన్ మండి రెస్టారెంట్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని భోజనం ప్రియులకు అందించినపుడే వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, కాలే గణేష్, నరేందర్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, రాజు యాదవ్, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

# విద్యాకమీషన్ ఏర్పాటుచేస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి, సూచలను స్వీకరించేందుకు విద్యాకమీషన్,రైతు సమస్యల పరిష్కారం కోసం రైతు కమీషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్రసీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.ప్రభుత్వపాఠశాలలు కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. 230ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో 10/10 పాయింట్స్ సాధించిన విద్యార్థులను,పాఠశాలలను, ప్రధానోపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం ప్రతిభాపురస్కారాల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.పేరెంట్స్ కూడా పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుపడిన దాతలకు విద్యాదాత పురస్కారాలను ప్రదానం చేసారు.ప్రధాని మోడి, తాను పక్కరాష్ట్ర నూతన సీఎం చంద్రబాబు నాయుడు ఈ ముగ్గురూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 90శాతం ఐఏఎస్, ఐపీఎస్ ఇతర సివిల్ సర్వెంట్స్.ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఎదిగిన వారేనని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు రాణించడం ప్రభుత్వానికే గర్వకారణమని అన్నారు.రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వగౌరవానికి గుర్తింపు అన్నారు. మట్టిలో మాణిక్యాలుగా విద్యార్థులు రాణించి ప్రతిభ చూపడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులకంటే గురువులే మాకు నాడు మార్గదర్శకత్వం గా నిలిచారన్నారు. తమ ప్రభుత్వం రాగానే విద్యాశాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. పాఠశాల సమస్యల పరిష్కారానికి మెగాడీఎస్సీనోటిఫికేషణ్ ఇచ్చామన్నారు. 11వేల మంది టీచర్లు రిక్రూట్ చేసేందుకు నిర్ణయించామన్నారు. తండాలు, గూడెంలలో కూడా ప్రభుత్వ పాఠశాలలను చేరువ చేస్తామన్నారు.

విద్య ఒక్కటే మనల్ని అభివృద్ధి పథంలో నడుపుతుందని బలంగా తాను విశ్వశిస్తాపనని సీఎం తెలిపారు.శిధిలా వస్థలో ఉన్న పాఠశాలలను పునర్నిర్మించడం బడిబాట ప్రొఫెసర్ జయశంకర్ సారు పేరుతో ఈనెల 9-20వరకు నిర్వహిస్తున్నామన్నారు. బాలలు పాఠశాలల్లో చేరకుంటే పాఠశాలలు బంద్ అవుతాయని పేరెంట్స్ కు తెల్పాలని అన్నారు. మధ్యాహ్న భోజనం, బాలలకు ఇచ్చే డ్రస్సులు ఇచ్చే ఏర్పాటు మహిళాసంఘాలకే ఇచ్చామన్నారు.పాఠశాలల నిర్వహణ సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌లు మహిళలకు బాధ్యత ఇచ్చామన్నారు.అమ్మ ఆదర్శపాఠశాల పేరున పాఠశాలల నిర్వహణ పాఠశాలలను నిర్వహించే బాధ్యత మహిళాసంఘాలకే ఇచ్యామన్నారు.ఏకోపాధ్యపాఠశాలలను మూసేది లేదని స్పష్టం చేసారు. రెసిడెన్షియల్ స్కూల్స్ వల్ల స్టుడెంట్స్,పేరెంట్స్ మధ్య బంధం దెబ్బతింటుందనే ఓ స్టడీరిపోర్ట్ లో తేలిందని సామాజిక సమస్యగా ఇది మారకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అమ్మ ఒడిలో నే విద్యార్థులు నేర్చుకునేది చాలా ఉంటుందన్నారు.కుటుంబసంబంధాలు, బాంధవ్యాలు దెబ్బతినకుండా చూస్తామన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలనుప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు.పాఠశాలల ద్వారా తెలంగాణను పునర్నిర్మిస్తా మన్నారు.సెమీ రెసిడెన్షియల్ ద్వారా ఈవినింగ్ స్నాక్స్ ఏర్పాటు సూచనను పరిశీలిస్తామన్నారు.విద్యమీద పెట్టే ఖర్చు పెట్టుబడి అని సంపూ ర్ణంగా నమ్ముతున్నాని సీఎం అన్నారుపాఠశాల సిలబస్ విషయంలో మార్పు రావాలని అన్నారు. విద్యాకమిషన్ ద్వారా విద్యాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. విద్య,వ్యవస్యాయం ఏర్పాటుచేస్తూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను పరిస్కారిస్తామన్నారు. నకిలీ విత్తనాలు, ఇతర సమస్యల ద్వారా రైతులకు నష్టం కలిగితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. నిరంతరం ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకోసం విద్యాకమిషన్ ఏర్పాటుచేస్తామన్నారు. బేషజాలు లేని ప్రజాప్రభుత్వం తమదని, ఎవరైనా స్టడీచేసి సలహాలు చెబితే స్వీరిస్తామన్నారు.అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. 10/10 వచ్చిన విద్యార్థులకు ఫ్రీఅడ్మిషన్ అనే సూచనను స్టడీ చేయమని అధికారులకు ఆయన సూచించారు.టెన్త్ కాకుండా ఇంటర్ లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు అండగా ప్రజాపాలన ప్రజాప్రభుత్వం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. జయప్రకాశ్‌నారాయణ(లోక్‌సత్తా)మాట్లాడుతూ మార్కులపై శ్రద్ధ కాకుండా నైపుణ్యం పెంచుకునేలా విద్యావ్యవస్థ ఉండాలని సూచించారు.,దేవసేన (కమిషినర్ స్కూల్ ఎడ్యుకేషన్),విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్రావెంకటేశం,ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీంద్ర పాల్గొన్నారు. మొదటి సెషన్‌లో లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ హాజరయ్యారు.

## సోనాలికా ట్రాక్టర్ అమ్మకాలు గణనీయమైన వృద్ధి

**-మే24లో దేశీయ పరిశ్రమను అధిగమించి 5.2% వృద్ధిని నమోదు చేసింది**



హైదరాబాద్,మేజర్ న్యూస్ :భారతదేశపు నంబర్.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా తన హెవీ డ్యూటీ ట్రాక్టర్‌ల పట్ల రైతుల ప్రేమ మరియు నమ్మకాన్ని ఎల్లవేళలా ఆదరిస్తుంది మరియు మే'24 నెలలో కొత్త వృద్ధి కథనాన్ని స్క్రిప్ట్ చేయడానికి ఉత్సాహంగా ఉంది. కంపెనీ దేశీయ మార్కెట్‌లో 5.2% వృద్ధితో మొత్తం 13,338 ట్రాక్టర్ అమ్మకాలను నమోదు చేసింది, పరిశ్రమ వృద్ధిని అధిగమించింది. వ్యవసాయ రంగంలో రైతుల అభ్యున్నతి సోనాలికాకు అగ్ర కేంద్ర బిందువుగా మిగిలిపోయింది మరియు 20-120 %న్యూ%లో కంపెనీ యొక్క మొత్తం శ్రేణి హెవీ డ్యూటీ ట్రాక్టర్లు అన్ని అంశాలలో అత్యుత్తమ కస్టమర్ సంతృప్తిని అందించడానికి రూపొందించబడ్డాయి.

రైతులు సరైన ధరలకు సోనాలికా హెవీ డ్యూటీ ట్రాక్టర్‌లను స్వీకరించేలా మరియు వ్యవసాయ యాంత్రీకరణను సాధించేలా కంపెనీ తన తాజా 'జూన్ జాక్‌పాట్' ఆఫర్‌ను కూడా ప్రారంభించింది.

కొత్త పనితీరుపై తన ఆలోచనలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ %వీతీ% రామన్ మిట్టల్, "మే'24లో మొత్తం 13,338 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేయడం పట్ల మేము సంతోషిస్తున్నామన్నారు. దేశీయ పరిశ్రమ పనితీరును అధిగమించడం కొనసాగించామన్నారు. భారతదేశంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ట్రాక్టర్ కొనుగోలులో కొంత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది మరియు వ్యవసాయ యాంత్రీకరణ వైపు అనివార్యమైన మార్పు క్రమంగా రూపుదిద్దుకుంటున్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు. వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ ఉత్పత్తిలో రుతుపవనాలు కీలక పాత్ర పోషిస్తాయి మరియు కొత్త యుగం వ్యవసాయ సాంకేతికతలను స్వీకరించడం మాత్రమే భారతీయ వ్యవసాయ ప్రకృతి దృశ్యంలో ప్రాథమిక మార్పును తీసుకురాగలదన్నారు. ఈ పరిణామానికి నాయకత్వం వహించడంలో అగ్రగామిగా ఉన్నందుకు మేము సంతోషిస్తున్నాము మరియు జూన్'24లో ఇప్పటికే రైతు స్నేహపూర్వక పథకాన్ని ప్రారంభించాము మరియు కొత్త అధునాతన హెవీ డ్యూటీ ట్రాక్టర్లను విడుదల చేయడం కొనసాగిస్తామని చెప్పారు

## స్టోరీ స్క్రీన్‌ప్లే వర్క్‌షాప్...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 2రోజుల సినిమా స్టోరీ స్క్రీన్‌ప్లే వర్క్‌షాప్ రవీంద్రభారతిలో ప్రారంభమైంది.కమల్‌సుచరణ్, అనుప్రసాద్,త్రినాథ్ చివుకుల,హరిక్రిష్ణబండారిలు ఈ వర్క్‌షాప్‌ను సమన్వయం చేసారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై యువప్రతిభావంతులు చేస్తున్న కృషిని అభినందించారు.

## కనీస అవసరాల పట్ల అవగాహన ఎంతో ముఖ్యం

మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 10): కనీస అవసరాల పట్ల అవగాహన ఎంతో ముఖ్యం అని సీతారాం దూళిపాళ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు ఎడ్యుకేట్, ఆర్గనైజ్, యాజిటెట్ అనే పదాలను స్ఫూర్తి దాయకంగా తీసుకొని సమ సామాజిక రాజకీయాల దృష్ట్యా ప్రజలలో కనీస అవసరాల పట్ల అవగాహన కల్పించడానికి ది సిటిజన్స్ కౌన్సిల్ అనే సంస్థను నెలకొల్పామని ది సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి విద్య మరియు ఆరోగ్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయడం, మెరుగైన కనీస అవసరాలు అయినటువంటి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, మురుగునీటి వ్యవస్థ సక్రమంగా ఉండే విధంగా కృషి చేయడం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోరకు అందరిలో అవగాహన కల్పించి, కుల మతాలకు అతీతంగా పనిచేయడమే మా ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ సంస్థలో సభ్యులుగా చేరాలనుకున్నవారు స్థానికంగా ఇళ్లు లేదా జాగా, ప్లాట్ ఓనర్ అయి ఉండాలని అన్నారు.

## కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ లోకసభ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి, కరీంనగర్ లోకసభ ఎంపీ బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఢిల్లీలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంఅందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కెపిహెచ్‌బిలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలు కేపిహెచ్బి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివసత్యనారాయణ, నారాయణరావు, కొడాలి రవికుమార్, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జాస్తి రమాదేవి, సంజన, పవన్ మార్ని, మదన్మోహన్, చెరుకూరి రవి, కంచర్ల శ్రీను, కేవి ఆర్ చౌదరి, మొర్ల రామకృష్ణ, రజనీకాంత్, దొరబాబు, రవి మల్లంపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.



జుబ్లీహిల్స్ బీజేపీ యువ నాయకులు జి. వంశీ కృష్ణ గౌడ్ సోమవారం ఢిల్లీ లో కేంద్రమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన కిషన్ రెడ్డి ని కలిసి శు భాకాంక్షులు తెలియజేశారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

## కేంద్ర మంత్రులను సన్మానించిన జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి









సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఢిల్లీ కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పదవులు లభించిన శ్రీ గంగాపురం కిషన్ రెడ్డిని, శ్రీ బండి సంజయ్ కుమార్‌ను, కింజరాపు రామ్మోహన్, ఎంపీలు గెలిచిన ఈటల రాజేందర్‌ను, విశ్వేషర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానం చేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి.

## మాల్స్ దుకాణాల ఎదుట రోడ్లపై అడ్డగోలు పార్కింగ్‌తో జనం అవస్థలు

### ట్రాఫిక్ పోలీస్ అధికారులు దృష్టి సారించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ : కుషాయిగూడ పోచమ్మ గుడి నుంచి డీమార్ట్ శివ సాయి నగర్ వాసవి శివనగర్ రహదారిలో స్థానికులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. సెలవు దినాలలో ఉదయం సాయంత్రం వేళల్లో కుషాయిగూడ పోచమ్మ గుడి డి మార్ట్ వాసవి శివ నగర్ దారిలో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్నారని గుర్తించారు. దీంతోపోచమ్మ గుడి డిమార్ట్ వరకు 200 మీటర్ల దారిలో రాకపోకలకు అరగంట పైనే సమయం పడుతుండగా పాదచారులు అడుగు తీసి నడవలేని స్థితి ఏర్పడుతుందన్నారు.తక్షణమే ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, కుషాయిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నాగేశ్వరరావు, కనకరాజు గౌడ్, నరసింహారెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కనకయ్య, గంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల ముందు 33కేవీ హై టెన్షన్ లైన్ వేయొద్దు : ఇనాంగూడ కాలనీ వాసులు





అబ్దుల్లా పూర్ మెట్,మేజర్ న్యూస్ : ఇనాం గూడ సర్వే నంబర్ -7 లే ఔట్ యశోదా నగర్ కాలనీ లో కాలనీ వాసులకు సమాచారం లేకుండా, 33కేవీ హై టెన్షన్ విద్యుత్ లైన్ ఇష్టానుసారంగా ఇండ్ల ముందు నుంచి వేస్తున్నారని విద్యుత్ శాఖ అధికారులకు పలువురు కాలనీ వాసులు పిర్యాదు చేశారు. కొందరు ల్యాండ్ లాయిడ్స్ విద్యుత్ అధికారులను తప్పు తోవ పట్టించి సాఫీగాఉన్న 50 సంవత్సరాల పాత లైన్ అబ్దుల్లాపూర్ మెట్ - పోచంపల్లి విద్యుత్ 33కేవీ లైన్ ను నూతనంగా యూ ఆకారంలో శాంక్షన్ చేయించుకుని ఇండ్ల ముందు నుంచి నూతన పోల్స్ వేస్తున్నారని, తమ ఇండ్ల ముందు వేసిన 33కేవీ విద్యుత్ పోల్స్ తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్, డివిజన్ ఇంజినీర్ సరూర్ నగర్,అలాగే ఆపరేటింగ్ ఇంజినీర్ ఆటో నగర్ అధికారులకు పిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా కాలనీ వాసులు ఉందని తెలిపారు.కాలనీ వాసులు వెంకట సుబ్బారావు, బాల శివుడు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్,రాజు,రేఖ తదితరులు అధికారులకు పిర్యాదు చేసారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించి, వారి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద నిర్వాహకులకు సూచించారు. సోమవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని సెంట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భూమి కిచెన్స్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వినూత్నమైన రుచిలో నాణ్యతతో కూడిన భోజనాన్ని వినియోగదారులకు అందిస్తే రెస్టారెంట్ వ్యాపారం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు చింతల లక్ష్మీ దేవేందర్, రవీందర్ యాదవ్, డప్పు కిరణ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ మల్లేశా, మధు, సత్యనారాయణ, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, బూర్గుబావి సత్యనారాయణ, మహేష్, ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వాహనాలు జాగ్రత్తగా నడపాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి శంకర్ రాజు సోమవారం ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని అబిడ్స్ లో నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ సదస్సులో తెలంగాణ డివిజన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఈ కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. సాధారణ రోజులతో పోలిస్తే వానలు కురిసే వేళ ప్రమాదాలు ఎక్కువ అని, ముఖ్యంగా రోడ్లు పాడవడం, నీటితో నిండడం, వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల మరికొన్ని ప్రమాదాలు జరుగుతాయన్నారు. అతివేగం మంచిది కాదని, ఈ కాలంలో వాహనాలు వేగంగా నడపకూడదు అన్నారు. వాహనాల మధ్య దూరం పాటించాలన్నారు. హెల్మెట్ తప్పక ధరించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎఫ్ సి తెలంగాణ డివిజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం శ్రీనివాస్ ,పద్మాకర్ రావు, జిఎం పాండురంగరాజు, పిసి శ్రీకృష్ణ , అయాన్, అబిడ్స్ ట్రాఫిక్ ఎస్ఐ పాండురాజు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆల్వాల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు కట్టెలమండి కృష్ణ కాంత్ 28 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ప్రధాన కార్యదర్శి పాటోళ్ల సురేందర్ రెడ్డి, శ్రీ కాంత్ కుటుంబ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
సికింద్రాబాద్,కంటోన్మెంట్, ఉప్పల్ జోన్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072